క్లుప్తంగా

మున్సిపల్ కమిషనర్‌గా బాధ్యతల స్వీకరణ



కేసముద్రం: కేసముద్రం మున్సిపాలిటీ కమిషనర్‌గా శ్రీనివాసరావు సోమవారం మున్సిపల్ కార్యాలయంలో బాధ్యతలను స్వీకరించారు. రాజన్నసిరిసిల్ల జిల్లాలో ఏడీఏగా పనిచేసిన శ్రీనివాసరావు బదిలీపై, ఇక్కడికి కమిషనర్‌గా వచ్చారు.

నిర్లక్ష్యం వహిస్తే చర్యలు

నెల్లికుదురు: ఎన్నికల కోడ్ విషయంలో ఎవరైన నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తప్పవని ఎంపీడీఓ సింగారపు కుమార్ కార్యదర్శులకు సూచించారు. సోమవారం విడుదలైన స్థానిక సంస్థల ఎన్నిలక కోడ్‌ను పురస్కరించుకుని ఎంపీడీఓ కార్యాలయంలో కార్యదర్శులకు ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో ఎంపీడీఓ మాట్లాడుతూ.. ఎన్నికల కోడ్‌ను ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు అమలు చేయాలని తెలిపారు.

అదనపు కలెక్టర్‌కు వినతి

మహబూబాబాద్: ఎంపీటీసీ, జెడ్పీటీసీ, గ్రామ పంచాయతీ ఎన్నికలకు సంబంధించిన శిక్షణ కార్యక్రమానికి హాజరుకాని వారి కోసం మరోసారి శిక్షణ తరగతులు నిర్వహించాలని టీఎస్ యూటీఎఫ్ ఆధ్వర్యంలో సోమవారం కలెక్టర్ కార్యాలయంలో అదనపు కలెక్టర్ కె.అనిల్‌కుమార్‌కు వినతిపత్రాన్ని అందచేశారు. కార్యక్రమంలో నాయకులు యాకుబ్, హరినాయక్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నిత్యావసరాల వితరణ

నెహ్రూసెంటర్: జిల్లా కేంద్రంలోని మిల్ట్రీ కాలనీకి చెందిన రేణుక కుటుంబానికి బియ్యం, నిత్యావసరాలను చేయూత ఫౌండేషన్ ఆధ్వర్యంలో సోమవారం అందజేసినట్లు ఫౌండేషన్ అధ్యక్షుడు బండోజు వేణు తెలిపారు. కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ సంఘం జిల్లా అధ్యక్షుడు బండోజు ఉపేంద్రాచారి, రమణ, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

కేంద్రమంత్రికి సన్మానం

మహబూబాబాద్ అర్బన్: కేంద్రమంత్రి బండి సంజయ్‌ను జిల్లా బీజేపీ అధ్యక్షుడు వల్లభు వెంకటేశ్వర్లు, నాయకులు సోమవారం మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. మానుకోట జిల్లాను పర్యటించాలని, బీజేపీ నాయకుల్లో ఉత్సాహం నింపాలని ఆయనను కోరామన్నారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి చీకటి మహేష్‌గౌడ్, మదన్‌లాల్, జిల్లా కార్యదర్శి సింగరపు సతీష్, దాసరి మురళీ, శ్రీను పాల్గొన్నారు.

వైద్యశిబిరం

దంతాలపల్లి: మండలకేంద్రంలోని ప్రభుత్వ ఆస్పత్రిలో మహిళలకు సంబంధించిన వ్యాధుల నివారణ కోసం సోమవారం స్వస్త్ నారీ సశక్త్ అభియాన్ ఆధ్వర్యంలో మెగా వైద్య శిబిరం నిర్వహించారు. కార్యక్రమంలో మండల వైద్యాధికారి కవిత, వెంకన్న ఎంఎస్ గిరిప్రసాద్, కవిత పాల్గొన్నారు.

సీనియర్ జర్నలిస్టు మృతి

మహబూబాబాద్ రూరల్: మహబూబాబాద్ జిల్లా కేంద్రానికి చెందిన సీనియర్ జర్నలిస్టు గొర్రె చిట్టిబాబు గుండెపోటుతో సోమవారం మృతి చెందాడు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే భూక్య మురళీనాయక్, కాంగ్రెస్ నాయకుడు శంతన్ రామరాజు, తదితరులు నివాళులర్పించారు. మృతుడికి భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు.

బతుకమ్మ విగ్రహం ఆవిష్కరణ



కేసముద్రం: ఇనుగుర్తి మండల కేంద్రంలోని బంగారుకత్వ చెరువుకట్టపై చీన్యాతండా జీపీ మాజీ సర్పంచ్ జాటోత్ అరుణ, హరిచంద్ సహకారంతో ఏర్పాటు చేసిన బతుకమ్మ తల్లి విగ్రహాన్ని మాజీ ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ సోమవారం ఆవిష్కరించారు.

అంటువ్యాధుల నివారణకు పాటుపడాలి

నెల్లికుదురు: అంటువ్యాధుల నివారణకు అందరు పాటుపడాలని జీకేఎల్ ఫౌండేషన్ ప్రతినిధులు చెడుపాక యాకన్న, రమేశ్ కోరారు. ఇనుగుర్తి మండలంలోని చిన్ననాగారంలో జీకేఎల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సోమవారం అంటువ్యాధుల నివారణకు 50కిలోల బ్లీచింగ్ పౌడర్ గ్రామానికి అందించారు.

అన్నదాన వితరణకు ఆర్థికసాయం

గార్ల: గార్లలో దుర్గాదేవి శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా భక్తులు దుర్గాదేవి మండపాల వద్ద అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గార్లలోని వర్తక సంఘంలో ప్రతిష్ఠించిన దుర్గాదేవి అమ్మవారికి రిటైర్డ్ ఇన్‌కమ్‌టాక్స్ ఆఫీసర్ గంగావత్ రామ్‌సింగ్ స్వాముల అన్నదానానికి రూ.10వేల ఆర్థిక సాయం అందజేశారు.

కురవి: బతుకమ్మ ఆడుతున్న మహిళలు



తొర్రూరు: బతుకమ్మ ఆడుతున్న ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి



చిన్నగూడూరు: బతుకమ్మ ఆడుతున్న మహిళలు



ఊరూరా సద్దుల బతుకమ్మ

సద్దుల బతుకమ్మ సంబురాలను జిల్లా వ్యాప్తంగా సోమవారం ఘనంగా నిర్వహించారు. మహిళలు భక్తి శ్రద్ధలతో బతుకమ్మలను పేర్చి, గౌరమ్మలను కొలువుదీర్చి పూజలు చేశారు. సాయంత్రం గ్రామ శివార్లలో ఒక చోటకు చేర్చి బతుకమ్మ ఆడి సందడి చేశారు. అనంతరం చెరువుల్లో నిమజ్జనం చేశారు. - సాక్షినెట్‌వర్క్



మరిపెడ: బతుకమ్మ ఎత్తుకున్న ఎమ్మెల్యే రాంచంద్రునాయక్



దంతాలపల్లి: బతుకమ్మ పేరుస్తున్న మహిళలు



మానుకోటలో: బతుకమ్మతో యువతి



కేసముద్రం: ఇనుగుర్తిలో ..



గూడూరు: బతుకమ్మతో మహిళ



మహబూబాబాద్ రూరల్‌లో..



డోర్నకల్: బతుకమ్మ ఆడుతున్న ఎమ్మెల్యే రాంచంద్రునాయక్



నర్సింహులపేట: కొమ్ములవంచలో బతుకమ్మలతో వెళ్తున్న మహిళలు



మానుకోటలో బతుకమ్మలతో మహిళలు



మరిపెడ రూరల్: బీచ్‌రాజుపల్లిలో బతుకమ్మ పేరుస్తున్న మహిళలు



గార్ల: బతుకమ్మ ఆడుతున్న మహిళలు



కొత్తగూడలో బతుకమ్మలతో వెళ్తున్న మహిళలు



తొర్రూరు: బతుకమ్మ వేడుకల్లో మహిళలు



నెల్లికుదురులో..



కేసముద్రం: ఉప్పరపల్లిలో బతుకమ్మలతో వెళ్తున్న మహిళలు



గూడూరు: బతుకమ్మలతో వెళ్తున్న మహిళలు



బయ్యారం: రంగాపురంలో..



మహబూబాబాద్ రూరల్: జంగిలిగొండలో..



పెద్దవంగరలో..

ఎన్నికల విధులనుంచి మినహాయింపు ఇవ్వాలి

మహబూబాబాద్: స్థానిక సంస్థల ఎన్నికలకు సంవత్సరం క్రితం మృతిచెందిన ఉపాధ్యాయులకు సైతం విధులు కేటాయించి అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని టీపీటీఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శి బలాష్టి రమేష్, పులిచింత విష్ణువర్ధన్‌రెడ్డి అన్నారు. టీపీటీఎఫ్ ఆధ్వర్యంలో సోమవారం డీపీఓ హరిప్రసాద్‌కు ఆ పత్రాలతోపాటు, ఆరునెలల లోపు రిటైర్డ్ కాబోయే ఉపాధ్యాయులకు ఎన్నికల విధుల్లో మినహాయింపు ఇవ్వాలని వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. ఎన్నికల విధులు కేటాయించే సందర్భంలో ప్రత్యేక అవసరాలు గల ఉద్యోగులను, ఆరునెలలోపు పదవీ విరమణ పొందే వారిని దీర్ఘకాలిక వ్యాధులో బాధపడుతున్న వారికి ఎన్నికల విధుల్లో మినహాయింపు ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో ఉపేందర్, రవీందర్, వీరస్వామి, సురేష్, వెంకట్రాం నర్సయ్య, సుధాకర్, లక్ష్మణ్, ఎల్లయ్య, సోమయ్య పాల్గొన్నారు.



డీపీఓకు వినతిపత్రం ఇస్తున్న సంఘం నాయకులు

కేసులు ఎత్తివేసేలా చర్య తీసుకోవాలి



మాట్లాడుతున్న నాయకులు

నెహ్రూసెంటర్: బయ్యారం ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేయాలని, భూపోరాట కేసుల్లో నమోదైన అక్రమ కేసులను వెంటనే ఎత్తివేయాలని కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు భరత్‌చందర్‌రెడ్డి, సీపీఐ పట్టణ కార్యదర్శి పెరుగు కుమార్, న్యూడెమోక్రసీ నాయకుడు సామ పాపయ్య డిమాండ్ చేశారు. పరిశ్రమ ఏర్పాటు ఉద్యమంలో భాగంగా నమోదైన కేసుల్లో సోమవారం కోర్టుకు హాజరయ్యారు. అనంతరం వారు మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రజలకు విభజన హామీలో భాగంగా ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేయాలని పోరాటాలు చేస్తే బీఆర్ఎస్ ప్రభుత్వం అక్రమంగా కేసులు పెట్టిందన్నారు. రేషపల్లి నవీన్, దస్రూనాయక్, మేక వీరన్న, కేదాసు రమేష్, రాములునాయక్, పోచారం కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

పేద విద్యార్థులకు అండగా ఉంటా..

తొర్రూరు రూరల్: కష్టపడి చదువుకుంటూ ముందుకు వెళ్తున్న నిరుపేద విద్యార్థులకు అండగా ఉంటానని తొర్రూరు మార్కెట్ చైర్మన్ హనుమాండ్ల తిరుపతిరెడ్డి అన్నారు. మండలంలోని చెర్లపాలెం గ్రామానికి చెందిన అతియా తరన్నుమ్ వరంగల్ ప్రభుత్వ మెడికల్ కళాశాలలో, ధర్మారాపు లోకేష్‌లు మంచిర్యాల ప్రభుత్వ మెడికల్ కళాశాలలో ఎంబీబీఎస్ సీట్లు సాధించారు. వీరిని శాలువాలతో ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా తిరుపతిరెడ్డి మాట్లాడుతూ.. నిరుపేద విద్యార్థులు క్రమశిక్షణ, పట్టుదలతో చదువుకుంటూ ముందుకు వెళ్తే, వారి చదువుకు అయ్యే ఖర్చు భరిస్తామన్నారు. కార్యక్రమంలో నాయకులు నరేందర్‌రెడ్డి, శ్రీనివాస్, మహేష్, రామచంద్రయ్య పాల్గొన్నారు.



విద్యార్థిని సన్మానిస్తున్న తిరుపతిరెడ్డి

ఫ్లెక్సీల తొలగింపు

గూడూరు: స్థానిక సంస్థల ఎన్నికల కోడ్ సోమవారంతో ప్రారంభమైంది. పండుగల సందర్భంగా కొంతమంది నాయకులు, వేల రూపాయలు వెచ్చించి ఉదయం సద్దుల బతుకమ్మ, దసరా శుభాకాంక్షలు తెలుపుతూ మండల కేంద్రంలోని జాతీయ రహదారిపై సెంటర్ లైటింగ్ స్తంభాలు ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలను గ్రామపంచాయతీ సిబ్బంది తొలగించారు.



తొలగిస్తున్న జీపీ సిబ్బంది

గ్రూప్స్ ఉద్యోగులకు సన్మానం

మహబూబాబాద్ అర్బన్: గ్రూప్-2 ఫలితాల్లో జిల్లా కేంద్రానికి చెందిన రిటైర్డ్ సీఐ మల్లూరి వీరభద్రం-విజయలక్ష్మి కుమార్తె పద్మ మున్సిపల్ కమిషనర్ గ్రేడ్-2 పోస్టుకు ఎంపికయ్యారు. సోమవారం డోలి సత్యనారాయణ, పొక్కుల సదానందం సన్మానించారు. జిల్లా కేంద్రంలోని డోలి వెంకటేశ్వర్లు-పద్మ కుమార్తె డోలి సంధ్య గ్రూప్-2లో డీటీగా ఉద్యోగం సాధించారు.

కురవి: మండలంలోని మోద్గులగూడెం గ్రామానికి చెందిన రడం వీరన్న-సావిత్రిగౌడ్ దంపతుల కుమారుడు రడం రాజేశ్ ఏకంగా ఐదు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించి ఔరా అనిపించాడు. గ్రూపు-2 ఫలితాల్లో రాష్ట్రస్థాయి 343 ర్యాంకు సాధించి టెక్స్‌టైల్స్ అండ్ హ్యాండ్లూమ్స్ డిపార్ట్‌మెంట్‌లో అసిస్టెంట్ డెవలప్‌మెంట్ అధికారిగా ఎంపికయ్యాడు.

బయ్యారం: మండలంలోని ఇసుకమేధిలో వ్యవసాయ కూలీలుగా పని చేస్తున్న బచ్చలి వీరస్వామి-పెద్దులమ్మ కుమారుడు నవీన్ గ్రూప్-2లో ప్రొహిబిషన్ అధికారిగా ఎంపికయ్యాడు.



మహబూబాబాద్ అర్బన్: పద్మను సన్మానిస్తున్న డోలి సత్యనారాయణ, తదితరులు

డీఎస్పీగా ఎంపికైన విజయ్‌కి సన్మానం

మరిపెడ రూరల్/చిన్నగూడూరు: మరిపెడ మున్సిపాలిటీ పరిధిలోని ఆర్లగడ్డతండాకు చెందిన జాటోతు బాలాజీ-భద్రమ్మ దంపతుల కుమారుడు విజయ్ గ్రూప్-1 ఫలితాల్లో డీఎస్పీగా ఎంపికయ్యాడు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్, గుడిపూడి నవీన్‌రావు, మాజీ జడ్పీటీసీ విజయ్‌ని సోమవారం సన్మానించారు.



మరిపెడ రూరల్: విజయ్‌ని సన్మానిస్తున్న నవీన్

కేసముద్రం: మండలంలోని మహముద్‌పట్నం గ్రామానికి చెందిన గూడెల్లి విష్ణు ఇటీవల విడుదలైన గ్రూప్-1 ఫలితాల్లో ఉద్యోగం సాధించాడు. సోమవారం గ్రామ కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు మిట్టగడుపుల యాకుబ్, ముంజాల శ్రీనివాస్, శంకర్, రాజన్న సన్మానించారు.

కాంగ్రెస్‌లో చేరికలు

మహబూబాబాద్ రూరల్: గూడూరు మండలంలోని చిన్నఎల్లాపూర్ గ్రామానికి చెందిన నాయకులు సోమవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. మానుకోట ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే మురళీనాయక్ వారికి కండువాలుకప్పి స్వాగతించారు. కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పనులకు ఆకర్షితులై తాము ఎమ్మెల్యే మురళీనాయక్ సమక్షంలో పార్టీలో చేరినట్లు వారు తెలిపారు.

పరామర్శ

చిన్నగూడూరు: మండల కేంద్రానికి చెందిన కట్ల శంబులింగం కొన్ని రోజులుగా అనారోగ్య సమస్యలతో బాధపడుతూ ఆదివారం ఆత్మహత్య చేసుకుని మృతి చెందాడు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్ సోమవారం మృతుడి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

దుర్గాదేవికి ఘనంగా పూజలు

కురవి: మండల కేంద్రంలోని రథశాల ఆవరణలో ఏర్పాటు చేసిన దుర్గాదేవి అమ్మవారిని సోమవారం డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్ దర్శించుకున్నారు. సరస్వతీమాతగా దుర్గమ్మ భక్తులకు దర్శనమిచ్చారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల కార్యదర్శి నూతక్కి సాంబశివరావు, టీయుడబ్ల్యూజే(ఐజేయు) జిల్లా అధ్యక్షుడు చిత్తనూరి శ్రీనివాస్, సంగెం భరత్, నూతక్కి నర్సింహరావు పాల్గొన్నారు.

మహబూబాబాద్ రూరల్: మానుకోట పట్టణంలోని శ్రీవాసవి కన్యకాపరమేశ్వరీ దేవాలయంలో దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా పూజలు నిర్వహించారు.

గూడూరు: దుర్గాదేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మండల కేంద్రంలోని సనాతన శివాలయం, నర్సంపేట వైపు ఎస్‌హెచ్ పక్కన కొలువుదీరిన దుర్గాదేవి, సోమవారం సరస్వతీమాత అమ్మవారి రూపంలో భక్తులకు దర్శనమిచ్చారు. పూజారి దిలీప్‌శాస్త్రి వేదమంత్రోచ్చరణల నడుమ భక్తులతో పూజలు జరిపించారు.



కురవి: అమ్మవారిని దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్, తదితరులు

ముగిసిన పవర్‌లిఫ్టింగ్ పోటీలు

డోర్నకల్: స్థానిక రైల్వే మజ్దూర్ యూనియన్ కార్యాలయ ఆవరణలో జరిగిన జిల్లాస్థాయి పవర్ లిఫ్టింగ్ పోటీలు ముగిశాయి. జిల్లా పవర్‌లిఫ్టింగ్ అసోసియేషన్, డోర్నకల్ బుల్లెట్ ప్రూఫ్ ఆధ్వర్యంలో నిర్వహించిన పోటీల్లో విజేతలకు స్థానిక వర్తక సంఘం ప్రతినిధి కాలా మహేందర్‌జైన్ బహుమతులు అందజేశారు. వివిధ కేటగిరీల్లో బాలుర, బాలికల జూనియర్స్, సబ్ జూనియర్స్, బాలుర మాస్టర్స్ విభాగాల్లో ప్రతిభ కనబర్చిన క్రీడాకారులకు బహుమతులను అందించారు. కార్యక్రమంలో కాలా మహేందర్‌జైన్‌తో పాటు జిల్లా పవర్‌లిఫ్టింగ్ అసోసియేషన్ ప్రతినిధులు దేవ్‌సింగ్, బుట్టి అశోక్‌కుమార్, రాంకోటేష్, అమర్‌సింగ్, ఎస్.కృష్ణ, లక్ష్మినారాయణ, తదితరులు పాల్గొన్నారు.



బహుమతులు అందిస్తున్న మహేందర్‌జైన్